# 130. సుబ్ హానల్లాహ్, అల్ హమ్ దులిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్ మరియు అల్లాహు అక్బర్ యొక్క ఘనత

254. **"సుబ్‌హానల్లాహి వబిహమ్దిహి"** అని రోజుకు వందసార్లు స్మరించినట్లయితే సముద్రంలోని నురుగుకు సమానమైన పాపాలైనా సరే క్షమించబడతాయని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు.[1] (బుఖారీ)

255. ఎవరైనా రోజుకు పదిసార్లు **"లా ఇలాహ ఇల్లల్లాహు వహదహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్"** పఠించినట్లయితే ఇస్మాయీల్ అలైహిస్సలాం సంతానం నుండి నలుగురు బానిసలను విముక్తి గావించినంత పుణ్యము లభిస్తుంది. అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.[2] (బుఖారీ).

256. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు రెండు వచనాలు నాలుకపై చాలా తేలికైనవి, త్రాసులో చాలా బరువైనవి మరియు కరుణామయునికి చాలా ప్రియమైనవి, అవి **"సుబ్‌హానల్లాహి వబిహమ్దిహీ" "సుబ్ హానల్లాహిల్ అదీమ్"**[3] (బుఖారీ, ముస్లిం).

257. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు **"సుబ్ హానల్లాహి, వల్‌హమ్దులిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్"** ఇవి నాకు వేటిపైనైతే సూర్యుడు ఉదయిస్తాడో వాటన్నింటికన్నా ఉత్తమమైనవి (ముస్లిం).[4]

258. హజ్రత్ సఅద్ (రజి) ఉల్లేఖనం ప్రకారం: మేము ప్రవక్త సల్లల్లాహు

---

1. అల్ బుఖారీ 7/168, ముస్లిం 4/2071 మరియు చూడుము : ఈ పుస్తకంలోని దుఆ నెం. 91 ఎవరైతే దీనిని ప్రొద్దున మరియు రాత్రి వంద సార్లు పఠిస్తారో.
2. అల్ బుఖారీ 7/67, ముస్లిం 4/2071 మరియు చూడుము ఈ పుస్తకము దుఆ నెం. 92 ఎవరైతే దీనిని రోజుకి దినానికి వందసార్లు పఠిస్తారో దాని ప్రాముఖ్యత.
3. అల్ బుఖారీ 7/168 మరియు ముస్లిం 4/2072.
4. ముస్లిం 4/2072.

అలైహి వసల్లం వద్ద కూర్చోని ఉండగా ఆయన "మీలో ఎవరయినా రోజుకు వెయ్యి పుణ్యాలను సంపాదించు కోవాలనుకుంటున్నారా ? అని ప్రశ్నించారు. అక్కడ కూర్చున్న వారిలో ఒకరు లేచి అది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు" బదులుగా ప్రవక్త గారు వందసార్లు **"తస్బీహ్" (సుబ్‌హానల్లాహి వబిహమ్దిహీ)** స్మరించినట్లయితే వెయ్యి పుణ్యాలు లభిస్తాయి, లేక అతని వెయ్యి పాపాలు క్షమించ బడతాయని సెలవిచ్చారు.[1]

259. ఎవరైతే **"సుబ్ హానల్లాహిల్ అదీమి వబిహమ్దిహీ"** పలుకుతారో వారి కొరకు స్వర్గంలో ఒక ఖర్జూరపు చెట్టు నాటబడుతుంది.[2]

260. ఓ అబ్దుల్లా బిన్ ఖైస్ నేను నీకు స్వర్గ నిధులలో నుండి ఒకదాని గురించి నీకు చెప్పనా! అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ప్రశ్నించారు. ఓ ప్రవక్తా తప్పకుండా సెలవివ్వండని నేను అన్నాను. అయితే నీవు **"లాహౌల వలాఖువ్వత ఇల్లా బిల్లాహి"** పలకమని చెప్పినట్లు హ్రజత్ అబ్దుల్లా బిన్ ఖైస్ (రజి) ఉల్లేఖించారు.[3] (బుఖారీ, ముస్లిం).

261. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు అల్లాహ్ వద్ద నాలుగు వచనాలు అన్నింటికంటే ప్రియమైనవి. అవి **"సుబ్ హానల్లాహి వల్‌హమ్దు లిల్లాహి వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్"** (ముస్లిం).[4]

---

1. ముస్లిం 4/2073.

2. దీనిని అత్తిర్మిదీ ఉల్లేఖించారు 5/511, అల్ హాకిం 1/501 ఆయన దీనిని సహీహ్ అన్నారు. అజ్‌జహబీ ఏకీభవించారు. చూడుము సహీహ్ అల్ జామిఅ 5/531 మరియు ఆయనను దీనిని అత్తిర్మిదీ సహీహ్ అన్నారు 3/160.

3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/213, మరియు ముస్లిం 4/2076.

4. ముస్లిం 3/1685.

262. ఒక పల్లెటూరివాడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి నాకు కొన్ని వచనాలు నేర్పండి అని వేడుకున్నాడు. అప్పుడు ప్రవక్త

لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، اللهُ أَكْبَرُ كَبِيرًا، وَالْحَمْدُ لِلهِ كَثِيرًا، سُبْحَانَ اللهِ رَبِّ الْعَالَمِينَ، لَا حَوْلَ ولَا قُوَّةَ إِلَّا بِاللهِ الْعَزِيزِ الْحَكِيمِ»

**"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీక లహూ, అల్లాహు అక్బర్ కబీరన్, వల్ హమ్దు లిల్లాహి కసీరన్, సుబ్హానల్లాహి రబ్బిల్ ఆలమీన, లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అజీజిల్ హకీమి"** అని చెప్పమన్నారు.[1] (అబూదావూద్)

263. ఎవరైనా వ్యక్తి ఇస్లాం స్వీకరించినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు అతనికి నమాజు నేర్పి, ఈ క్రింది పదాలతో దుఆ చెయ్యమని నేర్పేవారు : **"అల్లాహుమ్మగ్ ఫిర్లీ, వర్హమ్నీ, వహ్ దినీ, వ ఆఫినీ, వర్జుఖ్నీ"**[2] (ముస్లిం).

264. నిశ్చయముగా ఉత్తమమైన దుఆ **"అల్ హమ్దులిల్లాహ్"** మరియు ఉత్తమమైన అల్లాహ్ స్మరణ **"లా ఇలాహ ఇల్లల్లాహ్"**.[3]

---

1. ముస్లిం 4/2072 మరియు అబుదావూద్ : "పల్లెటూరి వ్యక్తి మరలిపోగా నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు : ((నిస్సందేహంగా ఈ వ్యక్తి తన రెండు చేతులూ శుభంతో నింపుకున్నాడు))" అను పదాలు ఉల్లేఖించారు 1/220.

2. ముస్లిం 4/2073 మరియు ముస్లిం యొక్క మరొక ఉల్లేఖనలో ((నిస్సందేహంగా ఈ పదాలు నీ కొరకు ప్రపంచము మరియు పరలోకమును జతచేయును)).

3. అత్తిర్మిదీ 5/462, ఇబ్ను మాజహ్ 2/1249, అల్ హాకిం 1/503 సహీహ్ అన్నారు మరియు అజ్జహబీ ఏకీభవించారు. చూడుము సహీహ్ అల్ జామిఅ 1/362.

265. చిరస్థాయిగా నిలిచిపోయే పుణ్యములు **"సుబ్హానల్లాహి, వల్ హమ్దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్, వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్"** [1] (నిసాయి, అహ్మద్).

1. అహ్మద్ సంఖ్య 513 అహ్మద్ షాకిర్ దీని పరంపరలు సహీహ్ చూడుము మజ్మఅ అజ్జవాఇద్ 1/297, దీనిని ఇబ్నుహజర్ బులూగల్ మరామ్ లో అబిసఈద్ ఉల్లేఖనతో అన్నిసాఈ ద్వారా ఉల్లేఖించారు మరియు ఇబ్ను హిబ్బాన్ మరియు అల్ హాకింలు సహీహ్ అన్నారని తెలిపారు.